### ఒకే బీయూసీలో

## మూడు నియోజకవర్గాల్లో ఎన్నికలు

- ఫారం-12డీ ద్వారా ఇంటి వద్దే ఓటింగ్‌కు అవకాశం
- ఓటు హక్కును నిర్భయంగా ఉపయోగించుకోవాలి
- విలేకరుల సమావేశంలో కలెక్టర్ రవి నాయక్

మహబూబ్‌నగర్, నవంబర్ 15 : జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో ఒకే బీయూసీలో ఎన్నికలు జరుగనున్నాయని కలెక్టర్ రవినాయక్ అన్నారు. బుధవారం జిల్లా అధికారుల సమీకృత కార్యాలయం లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ శ్రీహర్షవర్ధన్‌తో కలిసి కలెక్టర్ రవినాయక్ మాట్లాడారు. మహబూబ్‌నగర్ 15మంది, జడ్చర్లలో 15మంది, దేవరకద్ర నియోజకవర్గంలో 12 మంది అభ్యర్థులు బరిలో ఉన్నట్లు వివరించారు. విత్ డ్రా సమయం ముగియడంతో బరిలో అభ్యర్థులను ఖరారు చేశామన్నారు. ఒక బీయూసీలో 15మంది అభ్యర్థులతో పాటు ఒక నోటకు ఓటు వేసేందుకు అవకాశం ఉంటుందని, రెండు నియోజకవర్గాల్లో 15 మంది అభ్యర్థులు దాటకపోవడంతో ఒకే బీయూసీలో ఎన్నికలు జరిగేందుకు అవకాశం ఉందన్నారు. మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో మొత్తం 2,52,355 మంది ఓటర్లు, జడ్చర్లలో మొత్తం 2,20,244ఓటర్లు, దేవరకద్రలో 2,35,154 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. వీరితో పాటు దివ్యాంగులకు, 80 సంవత్సరాలు పైబడిన వారికి ఇంటి వద్దే ఓటింగ్ విధానం తీసుకొచ్చిన విషయం అందరికీ ఇప్పటికే తెలియజేశాన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక అవసరాల గల వారు 12,931, 80 సంవత్సరాలు పైబడిన వారు 6,788 మంది ఉన్నారని తెలిపారు. పోలింగ్ స్టేషన్ల అన్నింటిలో 50 శాతం వెబ్‌కాస్టింగ్ చేస్తామని, ఎప్పటికప్పుడు పర్యవేక్షణ సమర్థవంతంగా చేస్తూ ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూశామని తెలిపారు. బుధవారం నుంచే ప్రతి ఓటరుకు బీఎల్‌వోల ద్వారా ఓటరు స్లిప్‌లను అందిస్తామని పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో మొత్తం 838 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశామని తెలిపారు. మహబూబ్‌నగర్‌లో 272తో పాటుఅధనంగా మూడు, జడ్చర్లలో 274, దేవరకద్రలో 289 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశామని వివరించారు. ఓటర్లుకు సీ–విజిల్‌తోపాటు 1950 కాల్ సెంటర్‌తోపాటు సువిధ యాప్ ద్వారా ఓటర్లు ఫిర్యాదు చేసుకునేందుకు అవకాశం ఉందన్నారు. అనంతరం ఎస్పీ శ్రీహర్షవర్ధన్ మాట్లాడుతూ ప్రతి పోలింగ్ స్టేషన్‌లో పకడ్బందీగా బందోబస్తును ఏర్పాటు చేశామని ఎస్పీ పేర్కొన్నారు. కార్యక్రమంలో డీపీఆర్‌వో వెంకటేశ్వర్లు, జాఫర్ ఉన్నారు.

### బరిలో 15 మంది అభ్యర్థులు

మహబూబ్‌నగర్, నవంబర్ 15 : మహబూబ్‌నగర్ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి 15 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. బుధవారం సరస్వతి, శ్రీశైలం ఇద్దరూ స్వతంత్ర్య అభ్యర్థులు తమ నామినేషన్లను విత్‌డ్రా చేసుకున్నారు. 17 మంది అభ్యర్థుల్లో ఇద్దరూ అభ్యర్థులు విత్‌డ్రా చేసుకోవడంతో 15 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. దీంతో ఒకే బీయూసీతో ఎన్నికలు జరుగనున్నాయి.

# కొనసాగుతున్న చేరికల జోష్

- బీఆర్‌ఎస్‌లో చేరుతున్న ఆయా పార్టీల నాయకులు
- గులాబీ కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



బీఆర్‌ఎస్‌లో చేరిన కిష్టారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులతో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

జడ్చర్లటౌన్, నవంబర్ 15 : జడ్చర్ల నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ పార్టీ మరింత బలోపేతమయ్యేలా ఇతర పార్టీల నుంచి పెద్ద ఎత్తున్న నాయకులు బీఆర్‌ఎస్ పార్టీలో చేరుతున్నారు. దీంతో బీఆర్‌ఎస్‌లో చేరికల జోష్ కనిపిస్తోంది. జడ్చర్ల మండలం కిష్టారం గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాసులు, సుధాకర్, మహేశ్‌తోపాటు 50 మంది నాయకులు బుధవారం జడ్చర్ల ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై జడ్చర్ల నియోజకవర్గ అభివృద్ధి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డితోనే సాధ్యమవుతుందని బీఆర్‌ఎస్ పార్టీలో చేరుతున్నామని పార్టీలో చేరిన వారు తెలిపారు. అలాగే మండలం లోని తుపుడుగడ్డతండాకు చెందిన 80 మంది కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో గులాబీ కండువాలు కప్పుకున్నారు. మున్సిపాలిటీ పరిధిలోని శాంతిన గర్‌కాలనీ, పాతబజార్‌కు చెందిన వంద మంది యూత్‌కాంగ్రెస్ నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. అదేవిధంగా ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన తెలంగాణ ఉద్యమకారులు రంజిత్‌బాబు, సూర్యప్రకాశ్‌రెడ్డి, ఉదండాపూర్‌కు చెందిన విజేందర్ తిరిగి ఎమ్మెల్యే సమక్షంలో గులాబీ కండువాలు కప్పుకున్నారు. అలాగే పోలేపల్లి గ్రామానికి చెందిన 50మందికి పైగా గొల్లకురుమల కులస్థులు బీఆర్‌ఎస్‌లో చేరారు. బాలానగర్ మండలం చెన్నంగులగడ్డ కాంగ్రెస్ నాయకుడు చంద్రబాబు నాయక్‌తో పాటు20మంది కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరారు. నవాబ్‌పేట మండలం దేపల్లె గ్రామానికి చెందిన 30 మంది కాంగ్రెస్ నాయకులు గులాబీ కండువాలు కప్పుకున్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారందరికీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గులాబీ కండువాలు కప్పి స్వాగతం పలికారు. ప్రజలకు మంచి చేస్తున్న బీఆర్‌ఎస్ పార్టీ హ్యాట్రిక్ విజయం కోసం కృషి చేయాలని ఎమ్మెల్యే కోరారు. పార్టీ కోసం పనిచేసే ప్రతి నాయకుడు, కార్యకర్తకు మంచి గుర్తింపు ఉంటుందని చెప్పారు.

### ముగిసిన నామినేషన్ల ఉపసంహారణ

- జడ్చర్ల ఎన్నికల బరిలో 15 మంది

జడ్చర్ల, నవంబర్ 15 : జడ్చర్ల అసెంబ్లీ నియోజకవర్గానికి జరుగుతున్న సాధారణ ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణ కార్యక్రమం బుధవారంతో ముగిసింది. దీంతో జడ్చర్ల నియోజకవర్గ ఎన్నికల బరిలో 15మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు జడ్చర్ల ఎన్నికల రిటర్నింగ్ అధికారి, అదనపు కలెక్టర్ మోహన్‌రావు తెలిపారు. బుధవారం నాలుగురు అభ్యర్థులు కావలి శ్రీ నివాసులు, కోస్గి జంగయ్య, రాంబాబురెడ్డి, బచ్చల కుర మల్లయ్య తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. చర్లకోల లక్ష్మారెడ్డి బీఆర్‌ఎస్ పార్టీ, జనుంపల్లి అనిరుద్‌రెడ్డి కాంగ్రెస్, జక్కుల చిత్తరంజన్‌దాస్ బీజేపీ, శివకుమార్ బీఎస్పీ, ఎడ్ల బాలవర్ధన్‌గౌడ్ ఆల్ ఇండియా ఫార్వర్డు బ్లాక్, నర్సింగ్‌రావు గాన సురక్ష పార్టీ, ఉమ్మడి ఆనంద్ బహుజన ముక్తిపార్టీ, వెల్జాల బసవయ్య ఆర్‌సీపీఐ, మాతాశ్రీ జానకమ్మ రాష్ట్ర సామాన్య ప్రజాపార్టీ, మోహన్ ఇండిపెండెంట్, కోస్గి యాదయ్య ధర్మ సమాజ్‌పార్టీ, శ్రీకాంత్ భారత చైతన్య యువజన పార్టీ, శంకర్‌నాయక్ ఇండిపెండెంట్, అనిల్‌కుమార్ జన శంఖారావం పార్టీ, అనుప రవికుమార్ ఇండిపెండెంట్‌గా బరిలో ఉన్నారు.

### ప్రతిపక్షాల మాటలు నమ్మొద్దు

బాలానగర్, నవంబర్ 15 : ప్రతిపక్షాల మాటాలను ప్రజలు నమ్మవద్దని రాజాపూర్ మండలం ఎంపీటీసీ అభిమాన్యు రెడ్డి అన్నారు. మండలంలోని చెన్నంగుల గడ్డతండాకు చెందిన కాంగ్రెస్ నాయకులు బుధవారం మండల కేంద్రంలో ఎంపీటీసీ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎంపీటీసీ మాట్లాడుతూ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గెలుపునకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు శ్రీనివాసరావు, మండల ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి, సర్పంచ్ రవినాయక్ ఉన్నారు.

### పార్టీ కార్యాలయాలు ప్రారంభం

బాలానగర్/నవాబ్‌పేట, నవంబర్ 15 : బాలానగర్, నవాబ్‌పేట మండలాల్లోని ఉడిత్యాల, యన్మన్‌గండ్ల గ్రామాల్లో బుధవారం బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయాలను ఆ పార్టీ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గెలుపునకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు.

### మద్యం తరలిస్తున్న డీసీఎం పట్టివేత

జడ్చర్లటౌన్, నవంబర్ 15 : 44వ జాతీయరహదారిపై జడ్చర్ల సమీపంలోని సందర్శిని హోటల్ వద్ద మద్యాన్ని అక్రమంగా తరలిస్తున్న డీసీఎం వాహనం పట్టుబడింది. జడ్చర్ల సీఐ రమేశ్‌బాబు కథనం మేరకు జడ్చర్ల జాతీయరహదారిపై సందర్శిని హోటల్ వద్ద మంగళవారం సెల్‌ట్యాక్స్ అధికారులు వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ క్రమంలో భూత్పూర్ నుంచి బాలానగర్ వైపు వెళ్తున్న డీసీఎం వాహనాన్ని ఆపి తనిఖీ నిర్వహించగా మద్యాన్ని తరలిస్తున్నట్లు గుర్తించారు. మద్యం తరలింపునకు సంబంధించి ఏలాంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు అక్కడికి చేరుకొని డీసీఎం వాహన డ్రైవర్‌తో పాటు మద్యం లోడ్ వాహనాన్ని స్వాధీనం చేసుకుని జిల్లా పోలీసు ట్రైనింగ్ సెంటర్‌కు తరలించారు. ఈ మేరకు డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

# బీఆర్‌ఎస్ నాయకుల ముమ్మర ప్రచారం



జడ్చర్ల మున్సిపాలిటీలోని 25వ వార్డులో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే కూతురు స్ఫూర్తి

జడ్చర్ల/జడ్చర్లటౌన్, నవంబర్ 15 : జడ్చర్లలో బీఆర్‌ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారం జోరందుకున్నది. ఒక్క వైపు బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి నియోజకవర్గంలో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తుండగా తన కూతురు స్ఫూర్తి, కుమారుడు స్వరణ్‌రెడ్డి తండ్రి గెలుపుకోసం తమదైన శైలిలో ప్రచారం చేపట్టారు. మంగళవారం లక్ష్మారెడ్డి కుమారుడు స్వరణ్ మిడ్జిల్ మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహించగా బుధవారం లక్ష్మారెడ్డి కుమార్తె స్ఫూర్తి జడ్చర్ల మున్సిపాలిటీలోని 25వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా 25వ వార్డులో ఇంటింటికీ తిరిగి బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణరాష్ట్రం ఏర్పాటు తర్వాత సీఎం కేసీఆర్ బీదల అభ్యున్నతికి ఎన్నో పథకాలను తీసుకొచ్చారని, దీంతో బీదల ఆర్థికంగా బలోపేతం అవుతున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా జడ్చర్ల నియోజకవర్గంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి జడ్చర్లను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మి, కౌన్సిలర్లు జ్యోతికృష్ణారెడ్డి, లత, ముడా డైరెక్టర్ ప్రీతం పాల్గొన్నారు.

### గిరిజన సంక్షేమానికి పెద్దపీట

బాలానగర్, నవంబర్ 15 : గిరిజన సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందని జెడ్పీటీసీ జర్పుల కల్యాణి అన్నారు. బుధవారం మండలంలోని ఎక్వాయపల్లి, చెన్నంగులగడ్డతండాలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌రావుతో కలిసి జెడ్పీటీసీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరుగుతూ అభివృద్ధి సంక్షేమ పథకాలను, మ్యానిఫెస్టోను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అదేవిధంగా పోచమ్మగడ్డతండా, ఎర్రకుంటతండా, బయన్నతండా, ఇందిరియాతండా, సభవట్‌తండాలో గిరిజన రాష్ట్ర నాయకుడు లక్ష్మణ్‌నాయక్, బీఆర్‌ఎస్ ఎస్టీ సెల్ మండల ఉపాధ్యక్షుడు రవిజాదవ్‌తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అలాగే మండల కేంద్రంలో పలు వార్డుల్లో ఏఎంసీ డైరెక్టర్ నర్సింహులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. కార్యక్రమాల్లో ఎంపీటీసీ అభిమాన్యురెడ్డి, బీఆర్‌ఎస్ ఎస్టీ సెల్ మండల ఉపాధ్యక్షుడు రమేశ్‌నాయక్, సర్పంచ్ రవినాయక్, నాగేందర్‌నాయక్, మనోహర్‌రెడ్డి ఉన్నారు.

### నవాబ్‌పేటలో..

నవాబ్‌పేట, నవంబర్ 15 : మండలంలోని నవాబ్‌పేట, చౌటపల్లి, కూచూర్ గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించి, లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచులు గోపాల్‌గౌడ్, గౌసియా బేగం, లక్ష్మమ్మ, ఎంపీటీసీలు లక్ష్మీబాయి, విజయశ్రీ, నాయకులు శ్రీను, ఫాజిల్, అబ్దుల్లా, నవనీతరావు, పిట్టల రవి, రామస్వామి, రవీందర్ గౌడ్ పాల్గొన్నారు.



బాలానగర్ : ఎక్వాయపల్లిలో ప్రచారం చేస్తున్న జెడ్పీటీసీ కల్యాణి, నాయకులు



నవాబ్‌పేట : చౌటపల్లిలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు